753) సాళంగనాట

ప॥ సతులాల చూడరే శ్రావణబహుళాష్టమి। గతలాయ నడురేయి గలిగె శ్రీకృషుడు॥

చ॥ పుట్టేయపుడే చతుర్భుజాలు శంఖుచక్రాలు। యెట్టు ధరియించెనే యీ కృష్ణుడు।
అట్టె కిరీటము నాభరణాలు ధరించి। యెట్టా నెదుట నున్నాడు యీ కృష్ణుడు॥

చ॥ వచ్చి బ్రహ్మయు రుద్రుడు వాకిట నుతించగాను। యిచ్చగించి వినుచున్నా డీకృష్ణుడు।
ముచ్చటాడీ దేవకితో ముంచి వసుదేవునితో। హెచ్చినమహిమలతో యీ కృష్ణుడు॥

చ॥ కొాద దీర మరి నందగోపునకు యశోదకు। ఇదిగో తా బిడ్డాడాయె నీకృష్ణుడు।
అదన శ్రీవేంకటేశుడై యలమేల్మంగ గూడి। యెదుటనే నిలుచున్నా డీకృష్ణుడు॥